

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 36 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 06, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్









డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి !







**ప్రమాణాలతో ప్రజలకు ఉపయోగమేమిటి.**

**మంత్రులుగా ప్రమాణం చేసినప్పుడు నాయకుల నమ్మకం ఏమైంది.**

**అసెంబ్లీలో చేసిన ప్రమాణాలన్నీ అమలవుతున్నాయా.**

**అసెంబ్లీలో తీర్మానించిన నిర్ణయాలు మూలన పడుతున్నాయి.**

**తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ కొడుతున్నది ఎవరు.**

**తెలంగాణలో ఆర్ఎస్ఎస్ సామ్రాజ్యాన్ని స్థాపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా.!**

**పేద ప్రజలకు జరుగుతున్న అభివృద్ధి ఎక్కడ.. ఉద్యోగాలు అమ్ముకుంటున్నది ఎవరు.**

**పదవుల కోసం పాకులాడుతూ పాలన పరువును దెబ్బతీయడం లేదా.!**

**శీరి సింతకుగుడుతాం నాలుక చీసేస్తాం అనే తిట్లు ప్రజలకు బువ్వ పెడతాయా.!**

**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ ప్రజల హక్కులు హరించి వేయబడుతున్నాయని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.ప్రజల హక్కులు కాపాడడం ఏమో గాని సాధారణ ప్రజల అస్తిత్వం, హక్కులు విశ్వాసం పూర్తిగా దెబ్బతింటున్నాయని తీవ్రంగా మండిపడ్డారు . పేద ప్రజలకు అండగా నిలుస్తామని నాయకులు ప్రమాణాలు చేస్తూ ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటూ తిట్టుకున్నంత మాత్రాన రాష్ట్రానికి జరిగే ఉపయోగం ఏమిటో పేదలకు లభించే ఆసరా ఏమిటో తెలపాలన్నారు.ఉస్మానియా కాకతీయ లాంటి ప్రధాన విశ్వవిద్యాలయాలలో భయంకరమైన అవినీతి,భయంకరమైన భూకబ్జాలు జరుగుతుంటే నిమ్మకు నిరెత్తనట్టుగా వ్యవహరిస్తున్న వీసీ, రిజిస్ట్రార్లు కీచగాళ్లు,అవినీతిపరుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోయి ఇష్టరాజమైన పరిపాలనను కొనసాగిస్తూ విద్యార్థుల పాలిట శాపగ్రస్తులుగా మారి శాసిస్తున్నప్పటికిని విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఏం పట్టింపు లేనట్లుగా విశ్వవిద్యాలయాలు బడే సాగుతున్నాయని కితాబివ్వడం వెనకాల విద్యా హక్కుల

- మిగతా 2లో..

## ముఖ్యమంత్రితో కలిసి బస్‌లో ప్రయాణించిన ఎమ్మెల్యే నాయిని

హైద్రాబాద్, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బస్‌లో ప్రయాణించారు. హైదరాబాద్ అసెంబ్లీ నుంచి ప్రసాద్ ఐమాక్స్ వరకు జరిగిన ఈ ప్రయాణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు సహచర ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు. ప్రసాద్ ఐమాక్స్‌కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మహాత్మా జ్యోతిబా పూలే జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన డబ్బింగ్ చిత్రాన్ని వీరంతా కలిసి వీక్షించారు. సామాజిక సంస్కరణలు, సమానత్వం, విద్యా ప్రాధాన్యం వంటి అంశాలను ప్రతిబింబించిన పూలే జీవితం నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సంస్కర్తల ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న ప్రభుత్వ సంకల్పం మరోసారి స్పష్టమైందని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి.


## మిగిలింది ఆ 17 మందే.. వారు లొంగిపోతే మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ: డీజీపీ శివధర్ రెడ్డి

హైద్రాబాద్, జనవరి 5, 2026(జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రం త్వరలోనే పూర్తిస్థాయిలో మావోయిస్టు రహిత రాష్ట్రంగా అవతరించనుందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో కొనసాగుతున్న తెలంగాణకు చెందిన 17 మంది లొంగిపోతే, రాష్ట్రంలో మావోయిస్టుల ఉనికి పూర్తిగా అంతమవుతుందని ఆయన స్పష్టం చేశారు. మీడియాతో మాట్లాడుతూ, భూగర్భంలో ఉన్న తెలంగాణ వాసులైన మావోయిస్టుల నిర్మాణాన్ని డీజీపీ వివరించారు. కేంద్ర కమిటీలో నలుగురు, రాష్ట్ర కమిటీలో ఐదుగురు, డివిజన్ కమిటీలో ఆరుగురు, అండర్‌గ్రౌండ్ స్థాయిలో ఒకరు, ఇతర స్థాయిలో మరొకరుమొత్తంగా ఈ 17 మంది వివిధ కమిటీల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరంతా హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసివస్తే రాష్ట్ర భద్రత మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ఆపరేషన్ గడువు ముగిసేలోపే తెలంగాణను మావోయిస్టు రహితంగా మార్చడమే లక్ష్యమని డీజీపీ వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత కఠినతరం చేశామని, హింసను వీడి వచ్చే వారికి పూర్తి భద్రతతో పాటు అన్ని విధాల రక్షణ కల్పిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి భరోసా ఇచ్చారు.



## మేడారం మహాజాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారిక ఆహ్వానం



2

ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన అతిపెద్ద ఆదివాసీఉగిరిజన ఆధ్యాత్మిక వేడుక మేడారం శ్రీ సమ్మక్కఉసారలమ్మ మహాజాతరలో పాల్గొనాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని అధికారికంగా ఆహ్వానించారు.

- హైద్రాబాద్, జై భీమ్ న్యూస్

## మాదాపూర్, రాయదుర్గం సీఐలను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బరిగెల శివ

నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు ఉ ప్రజాసేవ, సామాజిక న్యాయంపై చర్చ






2

## నల్గొండ బీసీ బాలికల హాస్టల్లో విషాద ఘటన

యాసిడ్ తాగి డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యయత్నం

6



జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# మేడారం మహాజాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారిక ఆహ్వానం

**హైద్రాబాద్, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన అతిపెద్ద ఆదివాసీఉగిరిజన ఆధ్యాత్మిక వేడుక మేడారం శ్రీ సమ్మక్కఉసారలమ్మ మహాజాతరలో పాల్గొనాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మేడారం ఆలయ పూజారులతో కలిసి అసెంబ్లీ ఛాంబర్‌లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలసి మహాజాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం శ్రీ సమ్మక్కఉసారలమ్మ మహాజాతరకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఈ మహాజాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతరను భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సక్రమ ఏర్పాట్లతో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యాలు, భద్రత, తాగునీరు, వైద్య సేవలు, రవాణా ఏర్పాట్లకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.

## మాదాపూర్, రాయదుర్గం సీఐలను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ బరిగెల శివ

నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు ఉ ప్రజాసేవ, సామాజిక న్యాయంపై చర్చ






**హైద్రాబాద్, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డాక్టర్ బరిగెల శివ, హైదరాబాద్ నగరంలోని కృష్ణ మోహన్ (మాదాపూర్ సీఐ), వెంకన్న (రాయదుర్గం సీఐ)లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ అధికారులు ఇద్దరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్రను పోషిస్తోందని ప్రశంసించారు. ముఖ్యంగా నగర పరిధిలో పెరుగుతున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటూ, ప్రజలకు న్యాయబద్ధమైన సేవలు అందిస్తున్న పోలీస్ అధికారుల కృషిని ఆయన అభినందించారు. అదేవిధంగా, ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగాలని, చట్ట అమలుతో పాటు సామాజిక న్యాయం స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని డాక్టర్ బరిగెల శివ ఆకాంక్షంచారు. సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయం అందేలా పోలీస్ యంత్రాంగం సానుకూలంగా పనిచేయాలని కోరారు. ఈ భేటీ సందర్భంగా మాదాపూర్, రాయదుర్గం ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితి, ప్రజలతో పోలీసుల అనుసంధానం, సమాజంలో అవగాహన కార్యక్రమాల ప్రాధాన్యత వంటి అంశాలపై సైతం చర్చ జరిగింది. అధికారులు కూడా ప్రజల సహకారంతోనే శాంతియుత సమాజ నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. చివరగా, డాక్టర్ బరిగెల శివతో పాటు అధికారులు అందరూ కలిసి "జై భీము అంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో ఈ కార్యక్రమం భావోద్వేగంగా, స్ఫూర్తిదాయకంగా ముగిసింది.

# బంగ్లా ఘటనలతో క్రికెట్‌కు ముడిపెట్టవద్దు

అలా అయితే హసీనాను వెనక్కి పంపండి
ఎంఐఎం అధినేత ఓవైసీ డిమాండ్



**హైదరాబాద్,జనవరి5(జై భీమ్ న్యూస్):**

బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రిలీవ్ చేయాలని దాని సహ యజమాని బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ రాజకీయాలను, క్రీడలను కలపొద్దని హితవు పలికారు. ఇప్పుడు ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రెహ్మాన్‌కు మద్దతుగా నిలిచారు. అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడి తర్వాత మనం పాకిస్థాన్‌తో ఏషియా కప్ క్రికెట్ ఆడాము. మీరు బంగ్లాదేశ్ పేసర్‌ను వెనక్కు పంపించేశారు. ఓ బంగ్లాదేశీ మహిళ ఇండియాలో నివసిస్తోంది. ఆమెను కూడా వెనక్కు పంపండి. ఎందుకు ఆమెను ఇండియాలోనే నిలిపి వేశారు? బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఇండియాకు ముఖ్యం. చైనా, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌లో యాక్టీవ్‌గా ఉన్నాయి. మనం దాని గురించి కూడా బాగా ఆలోచించాలి' అని అన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో 2024 జులై, ఆగస్టు నెలల్లో జరిగిన మారణహోమానికి కారణం అప్పటి ప్రధాని షేక్ హసీనానేనంటూ ఆమెను ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్-1 దోషిగా తేల్చింది. హసీనాకు మరణ శిక్ష విధించింది. హసీనాకు మరణ శిక్ష వేయడాన్ని ఆమె కుటుంబసభ్యులు తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఇంతకు తెగించారని మండిపడ్డారు. తన తల్లి ఇండియాలో క్షేమంగా ఉంటుందని ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జోయ్ స్పష్టం చేశాడు.


# చెప్పేది ఒకటి చేసేది మరోకటి

మొదటి పేజీ తరువాయి

విలువలు ఏమైపోతున్నాయో ఎవరు పసిగడ్డ లేకపోతున్నారన్నారు. అధికారులు విద్యార్థులను ఎంత హరిగోశ పెట్టుకుంటున్నారో విద్యాశాఖ మంత్రి దృష్టికి చేరినప్పటికిని చుట్టుపక్కల నాయకుల ప్రభావం వల్ల అంతా మాఫీ చేయబడుతుందన్నారు. అన్ని యూనివర్సిటీలలో పాలకమండలి సమావేశాల్లో తీసుకోబడుతున్న నిర్ణయాల్లో అధికారులపై రాజకీయ నాయకుల బలవంతపు బత్తిల్లతో ఇష్ట రాజ్యానుసారంగా నేరాలు-ఘోరాలను తలపించే నిర్ణయాలు జరుగుతుంటే విశ్వవిద్యాలయాల ఉనికి విద్యాలయాల హక్కులు విద్యార్థుల భవిష్యత్ జీవితాలు ఏమైపోతున్నాయో విద్యాశాఖ మంత్రి ఎప్పుడైనా పసిగట్టారా అన్నారు. విశ్వవిద్యాలయాల భూములు కబ్జాలు చేసినోళ్లు మంత్రులు, నాయకులతో చిందులేస్తున్నారని ఆమాత్రం పసిగట్టకపోతే ఎలా అన్నారు. కబ్జాదారుల కొమ్ముకాస్తున్న పోలీసు అధికారులను పసిగట్టడంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమైనారన్నారు. మాటలు మాట్లాడినంత సులభంగా చేతులు చేయడం చాలా కష్టమైన పని అన్నారు. రాష్ట్రంలో పేదలకు ఏ విధమైన న్యాయం జరుగుతుందో దాన్ని ప్రస్తావించకుండా నీటి పంపకాల పంచాయతీ పెట్టుకొని ఒకరినొకరు ఇష్టానుసారంగా తిట్టుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర హక్కుల కోసం తీవ్రంగా పాటుపడుతున్నామని చెబుతున్న ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ సంస్థలు విచ్చలవిడిగా రెచ్చిపోతూ రాష్ట్రంలో పలు విధ్వంసాలను సృష్టిస్తుంటే ప్రభుత్వానికి ఎందుకు పట్టడం లేదన్నారు. ఎరువుల కొరత మొదలుకొని రైతు భరోసా రైతు బీమా రైతులకు ఉచిత కరెంటు లాంటి సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం ఎంతవరకు చిత్తశుద్ధిని కనపరుస్తుందో తెలుపాలన్నారు. నాయకుల తీరు పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్ర ప్రజలు పలు సందర్భాల్లో తెలియజేస్తున్నప్పటికిని రాష్ట్ర ప్రభుత్వం దానిని ప్రభుత్వానికి అనుకూలంగా మలుచుకొని ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం ఉన్నట్లుగా సంబోధించుకోవడం అర్థం పర్థం లేనట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో చేసిన అప్పులు ప్రజలకు చేసిన మేలు రెండింటిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసి తమ చిత్తశుద్ధిని, నిరూపించుకోవాలన్నారు, ఒకరిద్దరూ నాయకులు కష్టపడి పనిచేస్తున్నంత మాత్రాన రాష్ట్రవ్యాప్తంగా ప్రజా హక్కులు ఎట్ల కాపాడబడతాయో ఏ విధంగా కాపాడబడుతున్నాయో ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రజలకు స్పష్టమైన వివరణ రావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలకు మధ్య పంపకాలు కావలసిన నీటిని ప్రాజెక్టుల రూపంలో పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ కొనసాగిస్తున్న ప్రభుత్వ పక్షం ప్రతిపక్షం నాయకులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయబడి 12 సంవత్సరాలు కావస్తుండగా ఇట్టి కాలంలో ప్రతి సంవత్సరానికి గాను ఎంత శాతం పంటకు ఎంత శాతం నీటిని అందించారో రాష్ట్ర విభజన చట్టంలో ఆయా ప్రాంతాలకు ఎంత నీటి శాతం అందించబడాలో అందులో ఎవరెవరికి ఎంతెంత శాతం దక్కిందో స్పష్టమైన ఆధారాలను ఎందుకు వెల్లడించలేకపోతుందన్నారు మాట మాట్లాడితే నీటిని దోచుకుపోయారు ప్రాజెక్టులు నిలుపుదల చేస్తున్నారు అవినీతి జరిగింది కుంభకోణాలు జరుగుతున్నాయని పదేపదే గంటల తరబడి అసెంబ్లీ సమావేశాలను అసెంబ్లీ సమయాలను వృధా చేస్తూ విలువైన సమయానికి ప్రభుత్వం వెచ్చిస్తున్న కోట్ల రూపాయల సొమ్ముకు విలువ లేకుండా చేస్తున్నారన్నారు. నీళ్ల వాటా రక్షణ కోసం నిలువెత్తు పోరాటాలు చేస్తున్నామని గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ప్రగల్భాలు పలకడమే తప్ప తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నీటి వాటాను రప్పించడంలో మాత్రం పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. పైగా రాష్ట్రంలో నిర్మించబడ్డ ప్రాజెక్టులను పునర్నిర్మించడంలో గాని పూర్తి చేయడంలో గాని ఇప్పటివరకు పరిపాలనలు విఫలమైనయనే చెప్పాలన్నారు. రెండు సంవత్సరాల్లో రాష్ట్ర ఘనంగాలను రాష్ట్ర లోపాలను రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా ప్రజలకు తెలియచెప్పుతుండడంతో పాటు గత ప్రభుత్వం కన్నా మెరుగ్గా ఏం చేశారో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేరుస్తున్నారో వాటన్నిటిని ప్రజలకు అదారాలతో కూడిన వివరాలను తెలియపరుస్తుండడంతో పాటు ప్రజలలో ఉన్న అనుమానాలను నివృత్తి పరచాల్సిన అవసరం ప్రభుత్వం పైననే ఉందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా అప్పులోపాలవుతుండగా అభివృద్ధి మాత్రం అనుకున్న స్థాయిలో జరగకపోవడం ప్రజా హక్కులు ఎలా రక్షంచబడతాయంటూ సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వాలను ప్రభుత్వాల పనితనాలను ప్రశ్నిస్తున్న సందర్భాలలో పని కట్టుకొని పగబడుతున్న ప్రభుత్వ నాయకులు ప్రజాసేవలో కుస్తీ పోటీ పడాలి గాని ప్రశ్నిస్తున్న వ్యక్తులపై పగబట్టడం ప్రభుత్వానికి తగదన్నారు. భూమి పుట్టినప్పటి నుండి ప్రశ్నించడం అనేది పుట్టి అది నిరంతరంగా కొనసాగుతుందని గుర్తించాలన్నారు. ప్రభుత్వాలు ప్రతిపక్షలను తిట్టిపోయంగా లేనిది ప్రతిపక్షలు ప్రభుత్వాలను నిలదీస్తూ ప్రశ్నించంగా లేనిది ప్రజాస్వామ్యవాదులు ప్రజలు జర్నలిస్టులు మేధావులు ఉద్యమకారులు ప్రభుత్వాలను ప్రశ్నిస్తే తప్పేంటి అన్నారు. రాష్ట్రంలో పెద్ద స్థాయిలో ఉన్న అవినీతిపరులందరూ తప్పించుకు తిరుగుతున్నారని సాధారణమైన వ్యక్తులు సాధారణ ఉద్యోగులు పడరాని వ్యక్తులచే ఏసీబీ అధికారులకు పట్టింపబడుచూ అవినీతి కుంభకోణాల్లో ఇరుక్కుంటూ ఉంటే మరోవైపు ఆదాయానికి మించిన ఆస్తుల సంపాదనదారులను పట్టుకోవడం ఏసీబీ అధికారులకు చట్టం కల్పించిన హక్కై ఉంటుండగా ఆదాయానికి మించిన ఆస్తులదారులలో వ్యాపారస్తులను గాని పారిశ్రామికవేత్తలను గాని ప్రజా ప్రతినిధులు గాని నాయకులను గాని గ్రేడ్ వన్ క్యాడర్ స్థాయి ఉద్యోగులను గాని ఎంతమందిని పట్టుకున్నారో ప్రభుత్వం ప్రజలకు ప్రజాస్వామ్యవాదులకు సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. కొన్ని సందర్భాల్లో విద్యాశాఖలో ఏ పని జరగాలన్న ముఖ్యమంత్రి వరకు ఫైల్ వెళ్లాల్సిందే అంటూ అధికార రూపంలో బల ప్రదర్శనలు కొనసాగిస్తున్న అధికారులందరూ అవినీతి అధికారులపై కీచక అధికారులపై వేయబడ్డ కమిటీలను విద్యాశాఖ మంత్రి ముఖ్య మంత్రి దగ్గరకు ఎందుకు తీసుకువెళ్లడం లేదంటూ పైగా వాళ్లనే అధికార పదవుల్లో కొనసాగిస్తూ విద్యాశాఖను భ్రష్టుబట్టిస్తుంటే విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు కనిపించడం లేదన్నారు. విశ్వవిద్యాలయాలను ప్రైవేట్ పరం చేయడం కోసం ఒకవైపు తీవ్రమైన ప్రయత్నాలు సాగుతున్నాయని ప్రజాస్వామ్యవాదులంతా మండిపడుతున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షభం ఏర్పడుతుందని ప్రభుత్వం జీఎస్టీ ల రూపంలో వివిధ శాఖల ఛాలన్ల రూపంలో, ఎక్సైజ్ శాఖ ఆర్థిక లావాదేవీల విషయంలో, ఇంటి పన్నుల రూపంలో పలు విధాలుగా విపరీతమైన సొమ్మును పోగు చేస్తుందని అలాంటప్పుడు ప్రజాసేవ చేయడానికి వెనుకంజ వేస్తూ మందకోడిగా ప్రజాసేవను ఎందుకు చేస్తుందన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు సిద్ధపరుస్తున్న బుక్ లెట్స్ వాటి అంశాల పరంగా ప్రభుత్వం అసెంబ్లీలో చేస్తున్న చర్చలను ఆచరణ రూపంలో అభివృద్ధిని కొనసాగించకపోవడం తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. నిరుద్యోగులు పెరిగిపోతున్నారని ఉన్న ఉద్యోగులు అవినీతి కుంభకోణాలు చేస్తున్నారని రాష్ట్రంలో పెద్ద పెద్ద స్థాయిలో ఉన్న అధికారులందరూ ఎక్కువ శాతం కుంభకోణాల్లో ఇరుక్కున్నవాళ్లేనని ఇలాంటి అధికార వ్యవస్థను చక్క పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అన్నారు. ఉన్నతమైన ఉద్యోగులైతే వాళ్లకు ఏమైనా కొమ్ములు ఉన్నాయంటూ ప్రభుత్వాన్ని సూటిగా నిలదీశారు. ఒక ఉన్నత అధికారి ప్రభావం రాష్ట్రాన్ని ఎంత ప్రభావితం చేస్తుందో రాష్ట్ర పోలీస్ శాఖ డిజిపిని చూసి నేర్చుకోండి అంటూ హితవు పలికారు. రాష్ట్రంలో కుల రాజకీయాలు మత రాజకీయాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని దానిలో భాగంగానే ప్రభుత్వ వ్యవస్థలో అధికార దుర్వినియోగంతో పాటు అవినీతి దోపిడీ విచ్చలవిడిగా సాగుతుందని ఇకనైనా ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర ప్రయోజనాలను రాష్ట్ర హక్కులను కాపాడే క్రమంలో ప్రమాణపూర్తిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకొండన్నారు.

# జయగిరి గ్రామంలో నడా విదేశీయుల సందడి





## సేవాభావానికి నిలువెత్తు నిదర్శనంగా గ్రామం

**హసన్‌పర్తి, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామం సోమవారం అంతర్జాతీయ అతిథుల సందడితో పండుగ వాతావరణాన్ని తలపించింది. నడా దేశానికి చెందిన విద్యార్థినీఉవిద్యార్థులు గ్రామాన్ని సందర్శించగా, వారిని గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామస్తులు సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా ఆహ్వానించారు. గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద డప్పు చప్పులు, డప్పు కళాకారుల నృత్యాలు, పూలవర్షంతో విదేశీ అతిథులకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి అంబేద్కర్ కూడలి మీదుగా ఎస్సీ కాలనీ నాలుగో వార్డు వరకు డప్పు కళాకారుల నృత్యాల నడుమ పువ్వులు చల్లుతూ ర్యాలీగా తీసుకువెళ్లారు. గ్రామమంతా ఉత్సాహం, ఆనందంతో మారుమోగింది. ఈ ర్యాలీ బాలవికాస సాంఘిక సేవా సంస్థ మరియు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బోరింగ్ వద్ద ముగిసింది. గ్రామానికి శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించే దిశగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామస్తులకు ఎంతో ఉపశమనం కలిగించనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు నడా నుంచి వచ్చిన విద్యార్థినీఉవిద్యార్థులు, అతిథులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలవికాస సాంఘిక సేవా సంస్థ గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తూ జయగిరి గ్రామానికి గణనీయమైన మార్పు తీసుకొచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నడా దేశంలోని ఎకోలా హై స్కూల్ విద్యార్థులు తమ చిన్న వయసులోనే సేవాభావంతో పొదుపు చేసిన డబ్బుతో గ్రామానికి బోరింగ్ అందించడం అత్యంత అభినందనీయమని కొనియాడారు. ఇది మానవత్వానికి, సేవా సంస్కృతికి గొప్ప ఉదాహరణగా నిలుస్తుందన్నారు. జయగిరి గ్రామ నూతన సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "పూలమాల వేయడం అంటే కేవలం ఒక సంప్రదాయం కాదు, అది గౌరవానికి, కృతజ్ఞతకు ప్రతీక. చిన్న వయసులోనే ఈ విదేశీ విద్యార్థులు ఇంతటి సేవాభావంతో గ్రామానికి సహకరించడమే వారికి ఇలాంటి ఘన సత్కారం దక్కింది. మన గ్రామ పాఠశాల విద్యార్థులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. అలాగే పాఠశాలలో 'సేవ్ బాక్స్' ఏర్పాటు చేసి విద్యార్థులు ఎంత పొదుపు చేస్తారో, ఆ మొత్తానికి సమానంగా తాను కూడా జతచేసి పాఠశాల అభివృద్ధికి వినియోగిస్తానని వేదికపై హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడా సో పార్ సంస్థ డైరెక్టర్ శోభ, బాలవికాస సాంఘిక సేవా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లతా రెడ్డి, వాటర్ అండ్ బోర్వెల్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ ప్రశాంత్, బాలవికాస ప్రతినిధి పోగుల రాజ్ కుమార్‌తో పాటు జయగిరి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీఉవిద్యార్థులు, డప్పు కళాకారులు, బాలవికాస మహిళలు, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ విదేశీ విద్యార్థుల సందర్శన జయగిరి గ్రామంలో సేవాభావం, సామాజిక బాధ్యత, అంతర్జాతీయ స్నేహబంధాలకు చక్కని ఉదాహరణగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. చిన్న గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం మానవత్వానికి సరిహద్దులు లేవని మరోసారి నిరూపించిందని పలువురు పేర్కొన్నారు.

## వెనెజువెలాపై అమెరికా బలప్రయోగం

**బీజింగ్,జనవరి5(జై భీమ్ న్యూస్):**

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా నిర్బంధించడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఏకపక్ష వేధింపులు ఈ మధ్యకాలంలో ఎక్కువయ్యాయని అగ్రరాజ్యంపై మండిపడింది. ప్రపంచ పోలీస్ లేదా అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించేందుకు ఏ దేశానికీ అధికారం లేదని పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయి. వెనెజువెలా పరిణామాలపై అంతర్జాతీయ సమాజం దృష్టిసారించింది. బల ప్రయోగాన్ని చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. ఓ దేశం తమ ఇష్టాలను ఇంకో దేశంపై బలవంతంగా రుద్దకూడదు. ఏ దేశమైనా ప్రపంచ పోలీసు పాత్రను పోషించలేదు. అంతర్జాతీయ న్యాయమూర్తినంటూ తమను తాము సమర్థించుకోడం సరికాదు. అంతర్జాతీయ చట్టాలు దేశాల సార్వభౌమత్వాన్ని రక్షించాలి. అన్నిదేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి సాధ్యమవుతుంది. అని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలాకు అతి పెద్ద చమురు కొనుగోలుదారుగా చైనా ఉంది.

# 31వ డివిజన్ మహాత్మా జ్యోతిరావు పూలే నగర్ కాలనీ స్థానిక సమస్యలను పరిష్కరించాలి : సీపీఎం వినతిపత్రం



**హన్మకొండ, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

31వ డివిజన్ మహాత్మా జ్యోతిరావు పూలే నగర్ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సీపీఎం) హనుమకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినతిపత్రం అనంతరం సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ మాట్లాడుతూ, 31వ డివిజన్ పరిధిలోని 964, 965, 966 సర్వే నంబర్ల భూముల్లో గత 16 సంవత్సరాలుగా నివసిస్తూ పక్కా ఇళ్లు నిర్మించుకుని, రోజువారి జీవనోపాధి సాగిస్తున్న నిరుపేద కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ కుటుంబాలు ప్రభుత్వం జారీ చేసిన తెల్ల రేషన్ కార్డులు, ఓటర్ గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డులు కలిగి ఉండటంతో పాటు ఇంటి పన్ను, నల్ల పన్ను తదితర చెల్లింపులు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి, అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఆయన గుర్తుచేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు అనుగుణంగా అర్హతలు కలిగిన నిరుపేదలుగా జీవిస్తున్నప్పటికీ, వారికి కనీస మౌలిక సదుపాయాలు కూడా అందకపోవడం దురదృష్టకరమని మంద సంపత్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారికంగా మెటల్ రోడ్డు వేసి 16 సంవత్సరాలు గడిచినా, ఇప్పటికీ అక్కడ రోడ్లు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్, నల్ల కనెక్షన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. అనేక రకాల కుంటిసాకులు చూపుతూ, రాజకీయ అవసరాల కోసం ఈ ప్రాంత ప్రజల ఓట్లను వినియోగించుకుంటున్నారని, కానీ అభివృద్ధి విషయంలో మాత్రం తీవ్ర వివక్ష చూపుతున్నారని ఆయన ఆరోపించారు. ధనిక కాలనీల అభివృద్ధికి చూపుతున్న శ్రద్ధ, పేద మురికివాడల ప్రజలపై చూపకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మురికివాడల అభివృద్ధి కోసం కేటాయిస్తున్న బడ్జెట్‌లో భాగంగా ఈ కాలనీలో కనీస కాలినడక రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాలు తక్షణమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులై ఉండి, పన్నులు చెల్లిస్తున్న నిరుపేద కుటుంబాలకు మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. లేనిపక్షంలో సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సౌత్ మండల నాయకులు దూడపాక రాజేందర్, ఆలకుంట యాకయ్య, బొల్లారం సంపత్, ఆలకుంట మల్లయ్య, సప్పిడి మనోహర్, ఎస్.కే. లతీఫ్, కుమారస్వామి, మారపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శుభవార్త ఉ 2025ఉ26 విద్యాసంవత్సరానికి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ దరఖాస్తులకు గడువు


**వరంగల్, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

2025ఉ26 విద్యాసంవత్సరానికి సంబంధించి వరంగల్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ దరఖాస్తులను ఒఒఒ.వ్రశీఖఅన్ర్తుఖఅఖవజూఖం౦.ఎన్రన్ర.న్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని అధికారులు సూచించారు. ఈ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 31 మార్చి 2026గా నిర్ణయించినట్లు తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే (ఫ్రెష్) విద్యార్థులు ఎస్ఎస్‌సీ లేదా హాల్‌టికెట్ నంబర్, ఆధార్ కార్డు, మీ సేవ కేంద్రం ద్వారా పొందిన కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్‌తో అనుసంధానం చేసిన బ్యాంక్ ఖాతా వివరాలు, గత ఏడు సంవత్సరాలకు సంబంధించిన స్టడీ లేదా బోనఫైడ్ సర్టిఫికేట్, 2025ఉ26 సెట్ అలోట్‌మెంట్ కాపీ (సెట్ విద్యార్థులకు మాత్రమే), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నంబర్ వంటి పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా రిన్యూవల్ (పునరుద్ధరణ) దరఖాస్తులు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డు, గత సంవత్సరం పాస్ మెమో, బ్యాంక్ ఖాతా వివరాలు, తాజా స్టడీ లేదా బోనఫైడ్ సర్టిఫికేట్, మొబైల్ నంబర్ వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. గడువులోపు దరఖాస్తు చేయని విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ సౌకర్యాలను కోల్పోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. కావున అర్హత కలిగిన విద్యార్థులు సమీపంలోని మీ సేవ కేంద్రాల్లో లేదా స్వయంగా ఆన్‌లైన్ ద్వారా అవసరమైన పత్రాలతో వెంటనే దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ విద్యాభ్యాసాన్ని నిరాటంకంగా కొనసాగించాలని జిల్లా అధికారులు పి భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో కోరారు.

# శాసనమండలిలో భావోద్వేగ ఘట్టం ఎమ్మెల్సీ కవిత కంటతడి

**హైద్రాబాద్, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ శాసనమండలిలో సోమవారం ఉద్వేగభరిత వాతావరణం నెలకొంది. కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా మరియు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా ఉన్న కవిత, సభలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కంటతడి పెట్టుకున్నారు. పార్టీ తనను తీవ్రంగా అవమానించిందని ఆరోపిస్తూ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. తన నిర్ణయం భావోద్వేగంతో తీసుకున్నది కాదని, అన్ని కోణాల్లో ఆలోచించిన తరువాతే రాజీనామా చేస్తున్నానని కవిత స్పష్టం చేశారు. ఇదివరకే సమర్పించిన రాజీనామాను మరోసారి ఆమోదించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిను కోరారు. ఈ సందర్భంగా సభలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. సభలో మాట్లాడుతూ, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో పనిచేసే సమయంలో తాను అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని, ఎన్నో ఆంక్షల మధ్య విధులు నిర్వహించాల్సి వచ్చిందని కవిత వెల్లడించారు. ప్రశ్నించే స్వభావం ఉన్న తనను పార్టీ లోపలే అణగదొక్కారని ఆరోపించారు. తన రాజకీయ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ నిండు సభలోనే భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు. పార్టీ నుంచి తగిన మద్దతు ఎప్పుడూ లభించలేదని, బీఆర్ఎస్‌కు చెందిన చానళ్లు, పత్రికలు కూడా తనకు అండగా నిలవలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాను రాజకీయాల్లోకి రావాలనుకోలేదని, ఎప్పుడూ టికెట్ కోసం అడగలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్న నమ్మకంతోనే రాజకీయాల్లో పనిచేశానని కవిత తెలిపారు. ఈ అనూహ్య పరిణామాలతో తెలంగాణ శాసనమండలిలో రాజకీయ ఉద్రిక్తత నెలకొనగా, రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు ఉ ముగ్గురికి జైలు శిక్ష

**వరంగల్, 5 జనవరి 2026 (క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, అదనపు డీసీపీ (ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ రావు సూచనలతో, వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మొత్తం 19 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులు పట్టుబడగా, వీరిలో ముగ్గురు నిర్ణీత పరిమితికి మించి మద్యం సేవించినట్లు బ్రెత్ అనలైజర్ పరీక్షల్లో నిర్ధారణ కావడంతో వారిని గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. కేసును విచారించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. ఫాతిమా చిన్నప్ప గారు డ్రంక్ అండ్ డ్రైవ్ నేరానికి గాను గొల్లన నిఖిల్, మొహమ్మద్ అజారోద్దీన్, జటబోయిన అరుణ్ కుమార్ అనే ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా, అనంతరం వారిని పరకాల సబ్ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని, ఇటువంటి నేరాలపై భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ప్రజలు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## మేడారం మహా జాతర 2026కు కోళ్ల దుకాణాల ఏర్పాటుకు ఐటిడిఏ ప్రకటన



**ఏటూరునాగారం, జనవరి 4, 2026 (జై భీమ్ న్యూస్)**

2026లో నిర్వహించనున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా మేడారం ప్రాంతంలో కోళ్ల (పౌల్ట్రీ) దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలనుకునే గిరిజనులు మరియు గిరిజన మహిళా సంఘాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు దరఖాస్తు ఫారాలను జనవరి 1, 2026 నుంచి ఐటిడిఏ ఏటూరునాగారం కార్యాలయం మరియు మేడారం క్యాంపు కార్యాలయంలో ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమైన పత్రాలతో కలిసి జనవరి 15, 2026 సాయంత్రం 5 గంటలలోపు సంబంధిత కార్యాలయాల్లో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ ఏటూరునాగారం పేరు మీద తీసిన రూ. 16,000/- డిమాండ్ డ్రాఫ్ట్, కోళ్ల దుకాణం ఏర్పాటు చేయనున్న ప్రదేశానికి సంబంధించిన లొకేషన్ వివరాలు, భూమి యజమాని ఆధార్ కాపీ, దరఖాస్తుదారుని ఆధార్ కాపీతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు జత చేయాలని తెలిపారు. నిర్ణీత గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు, అలాగే భూమి వివరాలు లేదా ఆధార్ జత చేయని దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, జనవరి 22, 2026లోపు మంజూరు సంబంధిత ప్రొసీడింగ్స్ మరియు లైసెన్స్ కాపీలను పశు సంవర్ధక శాఖ ములుగు కార్యాలయం లేదా మేడారం క్యాంపు కార్యాలయంలో అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. పౌల్ట్రీ దుకాణాలు ఏర్పాటు చేసిన అనంతరం పశువైద్య శాఖ నిర్దేశించిన అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే లైసెన్సులు, అనుమతులు రద్దు చేయబడతాయని హెచ్చరించారు. జాతర సమయంలో అధికారులు ప్రత్యేక బృందాలతో పౌల్ట్రీ దుకాణాలపై నిశిత తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రకటన ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జారీ చేసినట్లు ఐటిడిఏ అధికారులు తెలిపారు.

## మేడారం జాతరకు గవర్నర్‌ను ఆహ్వానించిన మంత్రులు ఉ ధనసరి అనసూయ సీతక్క, కొండ సురేఖ




**హైద్రాబాద్, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు జరగనున్న శ్రీ మేడారం సమ్మక్కఉసారలమ్మ మహా జాతరకు హాజరై అమ్మవార్లను దర్శించుకోవాలని రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, కొండ సురేఖలు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను ఆహ్వానించారు. సోమవారం లోక్ భవన్లో గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రులు, గిరిజన పూజారులతో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మహాజాతర ప్రాముఖ్యతను వివరించి, కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధమైన జగ్గారావు, ఆలయ ఈవో వీరస్వామితో పాటు ఇతర పూజారులు పాల్గొన్నారు. అలాగే, ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే మహాజాతరకు కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావాల్సిందిగా మంత్రి సీతక్కతో పాటు వనదేవతల పూజారులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్లను కూడా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రులకు అమ్మవార్ల జాతర ఆహ్వాన పత్రికతో పాటు బంగారం ప్రసాదం అందజేశారు. అదేవిధంగా, మంత్రి సీతక్కతో కలిసి వనదేవతల పూజారులు కాక వెంకటేశ్వర్లు, సిద్దబోయిన జగ్గారావు, కాక సమ్మయ్యలు అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రులను కలసి మహాజాతరకు ఆహ్వానించడం జరిగింది.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వద్ద సులభ్ కాంప్లెక్స్

**హైదరాబాద్,జనవరి5(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాదు నాంపల్లి ఎగ్జిబిషన్ మెహబూబియా గేట్ వద్ద ఉద్యాన సంచాలకులు శ్రీమతి. షేక్ యాస్మిన్ భాష, డీలక్స్ సులబ్ కాంప్లెక్స్ ని ప్రారంభించారు. దీనిని సిఎస్ఆర్ పథకం ద్వారా 36 లక్షల నిధులతో ఆరేసి ఫౌండేషన్ లిమిటెడ్, హర్యానా మరియు ఉద్యానవన శాఖ వారు నిర్మించడం జరిగింది. దీనిని పురుషులు, మహిళలు మరియు వికలాంగులందరూ కూడా వినియోగించు కొని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ శ్రీమతి ఐ. రామలక్ష్మి గారు, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ శ్రీమతి సంగీత లక్ష్మి గారు, అదే విధంగా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి హేమలత గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# ప్రైవేట్ ఉద్యోగాల కోసం ప్లేస్‌మెంట్ డ్రైవ్

**జిల్లా ఉపాధి కార్యాలయం ప్రకటన**

**హన్మకొండ, జనవరి 6, 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి కార్యాలయం శుభవార్త అందించింది. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రైవేట్ ఉద్యోగాల కోసం ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను జనవరి 7, 2026 (మంగళవారం) ఉదయం 11.00 గంటలకు నిర్వహించనున్నట్లు అధికారులు ఒక ప్రెస్‌నోట్‌లో తెలిపారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో రైతు కృషి (ఎఫ్.పి.ఓ) ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్, పూర్వ వరంగల్ జిల్లా నుంచి ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం 25 ఖాళీలను భర్తీ చేయనున్న ఈ డ్రైవ్‌లో ఫీల్డ్ ఆఫీసర్లు, సేల్స్ మేనేజర్ల పోస్టులకు నియామకాలు చేపట్టనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు హనుమకొండ మరియు పూర్వ వరంగల్ జిల్లాల్లో పని చేసే అవకాశం ఉండగా, ఎస్ఎస్సి, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన 21 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.15,000 జీతంతో పాటు టిఎ, డిఎ సదుపాయాలు కల్పించనున్నట్లు వివరించారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్ జిల్లా ఉపాధి కార్యాలయం (ఎంసీసీ), ప్రభుత్వ ఐటీఐ (బాయ్స్), క్యాంప్స్, ములుగు రోడ్, వరంగల్‌లో నిర్వహించనుండగా, అర్హత గల నిరుద్యోగ యువత అవసరమైన విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. మరిన్ని వివరాల కోసం 78933 94393 మొబైల్ నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# కాజీపేట ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు






**హన్మకొండ / కాజీపేట, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం డీజిల్ కాలనీ ప్రాంతంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మకుమారి సంస్థ సహకారంతో "వేగం వద్దు ఉ ప్రాణం ముద్దు, ఆటోవాలే హై దిల్‌వాలే, ఆటోవాలే సబ్‌కో మంజిల్ పహుంచనే వాలే" అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ టి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు శ్రీదేవి డిడిలను, అలాగే ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు క్రమశిక్షణ పాటిస్తూ విధులు నిర్వహించాలని, యూనిఫాం ధరించి ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. అలాగే ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇటువంటి అవగాహన సదస్సులు ఆటో డ్రైవర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ నిర్వహించిన ఈ కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. ఈ సమావేశంలో కాజీపేట ట్రాఫిక్ ఎస్సైలు శ్రావణ్ కుమార్, కనక చంద్రం, ఏఎంవీఐ బండి శ్రావ్య పాల్గొన్నారు. కాజీపేట ఏరియాలోని మొత్తం తొమ్మిది ఆటో యూనియన్లకు చెందిన సుమారు 100 మంది ఆటో డ్రైవర్లు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తమకు రోడ్డు భద్రతపై మంచి అవగాహన కలిగిందని ఆటో డ్రైవర్లు సంతోషం వ్యక్తం చేశారు.

# ఆత్మహత్యకు యత్నించిన యువకుడ్ని కాపాడిన మిల్స్ కాలనీ పోలీసులు

**వరంగల్, 5 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



వరంగల్ నగరంలో మానవత్వాన్ని చాటుకున్న ఘటన చోటుచేసుకుంది. దేశాయిపేట ప్రాంతానికి చెందిన మంద వినోద్ అనే యువకుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా సోమవారం వరంగల్లోని రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు యత్నిస్తున్నట్టు సమాచారం అందింది. అప్రమత్తమైన మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పోలీసులు వెంటనే స్పందించారు. సమాచారం అందుకున్న కానిస్టేబుల్ సంతోష్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ రాధిక సంఘటన స్థలానికి తక్షణమే చేరుకుని, ఆత్మహత్యకు సిద్ధపడిన యువకుడిని ధైర్యంగా అడ్డుకుని సురక్షతంగా రక్షంచారు. అనంతరం యువకుడికి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి, అతనికి ధైర్యం చెప్పడంతో పాటు సమస్యలను చర్చించి సానుకూల మార్గనిర్దేశం చేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత యువకుడిని అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమయస్ఫూర్తితో స్పందించి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడిన మిల్స్ కాలనీ పోలీసుల చర్యపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. పోలీసులు కూడా ఇలాంటి కష్టకాలంలో ప్రజలు ఆత్మహత్య వంటి నిర్ణయాలకు వెళ్లకుండా పోలీసులను లేదా కుటుంబ సభ్యులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజాప్రయోజనాలకోసం పనిచేస్తున్న జై భీమ్ పత్రిక




ఎడిటోరియల్ | గురువారం | అక్టోబర్ | 09 | 2025 | 03

వైద్య సిబ్బంది ఉన్నా.. కరెంట్ లేక ఇబ్బందులు



తాగుబోతుల అడ్డాగా మారిన అంబాల పల్లె దావఖాన!
స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోని విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రజల డిమాండ్
ప్రజల కోసం ఆశల తిప్పలు కొనసాగుతూనే

హన్మకొండ జిల్లా (అంబాల) జై భీమ్ న్యూస్

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఆరోగ్య ఆయుష్ కేంద్రం ఇప్పుడు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ గత నాలుగేళ్లుగా విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల వైద్య సేవలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆశతో ప్రారంభమైన ఈ కేంద్రం, ఇప్పుడు నిరాశకు చిహ్నంగా మారింది. ప్రతి రోజూ ఆసుపత్రికి వచ్చే రోగులు చీకట్లోనే చికిత్స పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాన్‌లు, లైట్లు పనిచేయకపోవడంతో పాటు ఔషధాల నిల్వ సక్రమంగా లేకపోవడం వల్ల వైద్యులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక సాయంత్రం అయ్యే సరికి ఈ భవనం తాగుబోతుల అడ్డాగా మారిపోతోందని స్థానికులు చెబుతున్నారు. మద్యం సేవించే వ్యక్తులు కేంద్రం వద్ద గుంపులుగా చేరి హంగామా సృష్టించడం వల్ల రోగులు, సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు పలుమార్లు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది కష్టపడి పనిచేస్తున్నా, కరెంట్ లేకపోవడం వల్ల సేవలు అస్తవ్యస్తంగా మారాయి. ప్రజా సొమ్ముతో నిర్మించిన ఈ కేంద్రం తాగుబోతుల గూటిగా మారిపోవడం బాధాకరం. ఇక మేము ఆశలతో అలసిపోయాం... అయినా చివరికి స్పందిస్తారని నమ్మకం ఉంది అని గ్రామస్తులు వేదన వ్యక్తం చేశారు.

**ప్రజల హక్కులను కాపాడడమే ప్రధాన లక్ష్యం**
**సమస్యలు పరిష్కరమయ్యేవరకు నిరంతరం పోరాటం చేస్తూనే వున్నాం**
**అధికారులను కష్టించి మెప్పించి ఒప్పించైనా సరే ప్రజలకు మేలు చేస్తూన్నాం**
**నాలుగు సంవత్సరాలుగా జరగని పని జై భీమ్ కథనాలతో పూర్తయింది**
**సహకరించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జై సంస్థ యాజమాన్యం**

**హన్మకొండ, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

పెదప్రజలకు న్యాయం చేయాలంటేనే ఎంతో భారంగా ఆలోచిస్తూ భావించే అధికార వ్యవస్థలున్న నేటిదినాలలో కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో ఊరికి చివరి ప్రాంతాన నిర్మించబడిన ప్రాథమిక వైద్య సంస్థ (పబ్లిక్ హెల్త్ సెంటర్) స్థాపించబడి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న అరకొర వసతులతో ప్రజలకు అంతంతమాత్రమే సేవలు అందించబడినయని ప్రజలు నానరకాల ఇబ్బందులు పడ్డారు. అందులో భాగంగా గతంలో సౌకర్యం కలిగిన విద్యుత్ సేవలు పలుమార్లు అంతరాయలు సృష్టించబడి పూర్తిగా నిర్ములించబడగా కరంట్ కొరతతో హెల్త్ సెంటర్ పడిన అవస్థలు లెక్కలేనన్ని కలవు. అట్టిబారమైన సమస్య జై భీమ్ పత్రిక దృష్టికి రాగానే సమస్య ఆనవాళ్ళను మొదలుకొని పరిష్కారమార్గాలను వెతుకుంటూ జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఆదేశాలమేరకు సూచనల మేరకు పత్రిక క్రైమ్ బ్యూరోనైన అనిల్ కాందారి అను నేను వరుస కథనాలను రాయగా స్పందించిన వైద్య విద్యుత్ అధికారులు తక్షణ చర్యల్లో భాగంగా స్పందించమే కాకుండా సమస్య పరిష్కార మార్గం కొరకు పల్లె దావఖనకు విద్యుత్ అందించడానికి ప్రత్యేక నిధులను మంజూరుచేయడమే కాకుండా త్వరతగతిన పనులు చేపట్టి ప్రత్యేక లైన్ వేయించి పల్లె దవాఖానకు కరంటునందించి వాళ్ళ ఉదారతను చాటుకున్నారు. జై భీమ్ కథనాలకు స్పందించడమే కాకుండా సమస్యను పరిష్కరించిన అదికారులకు జై భీమ్ సంస్థ తరుపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేయడమైనది. జై భీమ్ టీవీ, జై భీమ్ పత్రిక దృష్టికి వచ్చిన ఎలాంటి సమస్యకైనా పరిష్కారమార్గం లభించేవరకు మొక్కవోణీ ఆత్మవిశ్వాసంతో పోరాటం చేయడమే జై భీమ్ సంస్థ లక్ష్యంగా భావిస్తామని సంస్థ చైర్మన్ అడుగుజాడల్లో ఎంతటి సమస్యనైనా పరిష్కరించబడే విధంగా నిరంతర సాహస వంతమైన కథనాలతో అధికారుల దృష్టికి తీస్కుల్లి ఎలాంటి సమస్యలైన పరిష్కరించడం కోసం జై సంస్థ సమస్యల పరిష్కార భారాన్ని తన బుజస్కందాలపై వేసుకొని మోయడానికి ఎల్లప్పుడూ సంసిద్ధతను కనపరుస్తుంది. పల్లె దవాఖాన(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)కు విద్యుత్ అందించడానికి జిల్లా వైద్యాఆరోగ్య శాఖధికారి ఎ. అప్పయ్య, ఎడి వంశీ, డిఈ మల్లికార్జున్, ఎఈ రాములు, లైన్ మెన్ పిప్పాల శ్రీనివాస్, హెల్పర్ బోయిని రాజు, సిబ్బందికి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# శాస్త్రీయఉసమాన విద్య కోసం విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్మించాలి






**పీడీఎస్‌యూ 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా భారీ ప్రదర్శన, బహిరంగ సభ**

**వరంగల్, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) తెలంగాణ రాష్ట్ర 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈరోజు వరంగల్ నగరంలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఏకశిలా పార్క్ నుంచి కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ వరకు జరిగిన ఈ ప్రదర్శన అనంతరం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి. శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య వక్తలుగా పీడీఎస్‌యూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పి. ప్రసాద్, సాధినేని వెంకటేశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు వి. సంధ్య పాల్గొని ప్రసంగించారు. పీడీఎస్‌యూ అర్థశతాబ్దానికి పైగా తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థుల గొంతుగా నిలిచి, విద్యార్థుల హక్కుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ సుదీర్ఘ పోరాట చరిత్రను నిర్మించిందని వారు పేర్కొన్నారు. జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పీడీఎస్‌యూ గత ఐదు దశాబ్దాలుగా దేశంలో శాస్త్రీయమైన, సమానమైన విద్య విధానం కోసం నిరంతర ఉద్యమాలు కొనసాగిస్తోందన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం తీవ్రమైన సంక్షోభ దశలో ఉందని, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజు రోజుకు పెరుగుతోందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే విధానాలను పాలక ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, సమానమైన నాణ్యమైన విద్యను అందించడంలో కేంద్రఉరాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. స్వదేశీ జపం చేసే బీజేపీ ప్రభుత్వం విద్యను వ్యాపార సరుకుగా మార్చుతూ విదేశీ, ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తోందని దుయ్యబట్టారు. సమాజం పురోగతి సాధించాలంటే విద్యార్థులందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందించాల్సిందేనని, అందుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో విద్యకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్య పరిరక్షణ కోసం పీడీఎస్‌యూ మరింత తీవ్ర విద్యార్థి ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని, విద్యార్థి వ్యతిరేక విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పీడీఎస్‌యూ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్, పీడీఎస్‌యూ జేఎన్‌యూ నాయకుడు సౌరవ్, పంజాబ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ధీరద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షఉకార్యదర్శులు కే. భాస్కర్, ఎం. వినోద్ ప్రసంగించారు. అలాగే ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు, జన్నారాపు రాజేశ్వర్, డి. శ్రీకాంత్, మంద నవీన్, సంతోష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఆర్. గౌతమ్ కుమార్, జి. మస్తాన్, జగజెంపుల తిరుపతి, డి. ప్రణయ్ కుమార్, కే. శ్రీనివాస్, మామిడాల ప్రవీణ్, కోశాధికారి కే. రానా ప్రతాప్‌బీ ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షుడు రాచర్ల బాలరాజుబీ అధ్యక్షఉకార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్, రాష్ట్ర నాయకులు మాదారపు నాగరాజు, తీగల శ్యామ్, ఎస్కె. ఆసిఫ్, కే. ఝాన్సీ, దీపాలక్ష్మ, గడ్డం గౌతం, రెడ్డి చరణ్, గణేష్, శ్రీనివాస్, పుల్లూరి సింహాద్రి, పోలే పవన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో ఘనంగా గోదాసి చిన్న పుట్టినరోజు

**గరీబ్‌నగర్‌లో 16వ డివిజన్ మెగా హెల్త్ క్యాంప్**

**హన్మకొండ, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ యూత్ నాయకుడు గోదాసి చిన్న పుట్టినరోజు సందర్భంగా హనుమకొండ నగరంలోని 16వ డివిజన్ గరీబ్‌నగర్‌లో గోదాసి చిన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పుట్టినరోజును ఆర్భాటాలకు పరిమితం చేయకుండా ప్రజాసేవతో జరుపుకోవడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. ఈ ఆరోగ్య శిబిరంలో లక్ష్మ గణపతి ఐ కేర్ హాస్పిటల్, శ్రీ సుస్మిత డెంటల్ క్లినిక్, అలాగే అంబేద్కర్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు పాల్గొని ప్రజల ఆరోగ్య పరిస్థితిపై వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో సుమారు 400 మంది ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందారు. వైద్య పరీక్షల అనంతరం దాదాపు 100 మందికి కంటి సంబంధిత సమస్యలు ఉన్నట్లు గుర్తించిన వైద్యులు, వారిని హైదరాబాద్‌కు తీస్కుల్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చికిత్స అందిస్తామని తెలిపారు. అలాగే 50 మందికి దంత సమస్యలు ఉన్నట్లు నిర్ధారించి, అక్కడికక్కడే అవసరమైన మందులు అందజేశారు. జనరల్ ఓపీ ద్వారా వచ్చిన ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇంతటి సేవా కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలలో భాగంగా గోదాసి చిన్నకు ప్రజలు, వైద్యులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. గోదాసి చిన్న మిత్ర మండలి సభ్యులు, అభిమానులు ఆయనను గజమాలతో సత్కరించి అంబేద్కర్ మేమెంటోతో ఘనంగా గౌరవించారు. అదేవిధంగా జాన్‌పాక, ధర్మారం గ్రామాల్లో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రజాసేవే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గరీబ్‌నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరపూ సారన్న, ఇందిరమ్మ సమితి సభ్యులు చెక్క రమేష్, గోదాసి వీరేశం, శివరాత్రి సురేష్, శివరాత్రి శేఖర్, సంజు, జీకే రాజ్‌కుమార్, వడ్లూరి సాయి, ధర్మారం గ్రామ అధ్యక్షుడు జన్ను రాజు, నూర్జహాన్, శివ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# 58వ జాతీయస్థాయి ఖో ఖో పోటీలు కాజీపేటలో అట్టహాసంగా 29 రాష్ట్రాల నుంచి 79 జట్లు

**హన్మకొండ, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

భారత ఖో ఖో ఫెడరేషన్ సౌజన్యంతో తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు ఐదు రోజులపాటు కాజీపేటలోని రైల్వే స్టేడియంలో 58వ జాతీయస్థాయి సీనియర్ పురుషులుఉమహిళల ఖో ఖో పోటీలు అట్టహాసంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఖో ఖో సంఘ అధ్యక్షులు, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తెలిపారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం కాజీపేట రైల్వే స్టేడియంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఖో ఖో సంఘ ప్రధాన కార్యదర్శి నాతీ కృష్ణమూర్తితో కలిసి జంగా రాఘవరెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి పోటీల్లో దేశంలోని 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, అలాగే రైల్వే, ఎయిర్‌పోర్ట్ అథరిటీ, ఆల్ ఇండియా పోలీస్, కేంద్ర బెటాలియన్ల నుంచి మొత్తం 40 పురుషుల జట్లు, 39 మహిళల జట్లు పాల్గొననున్నాయని తెలిపారు. ఈ పోటీల కోసం సుమారు 2000 మంది క్రీడాకారులు, టెక్నికల్ అఫీషియల్స్, అధికారులు హాజరుకానున్నారని వెల్లడించారు. పోటీలను ఘనంగా నిర్వహించేందుకు రైల్వే స్టేడియంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని, పగలుఉరాత్రి మ్యాచ్‌ల నిర్వహణ కోసం భారీ ఎత్తున ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఖో ఖో ఇప్పుడు ప్రపంచ స్థాయి క్రీడగా ఎదుగుతోందని, గ్రామీణ క్రీడగా మొదలైన ఖో ఖో



ప్రస్తుతం మ్యాట్లపై నిర్వహించే ఆధునిక క్రీడగా మారిందన్నారు. ఇందుకోసం 4 సింథటిక్ కోర్టులు, 2 క్లే కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, అధికారులు అందరికీ ఏడు రోజుల పాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. మహిళా క్రీడాకారులకు రామన్ హై స్కూల్, ఎంజేపీ హై స్కూల్, నారాయణ జూనియర్ కళాశాల, అక్షర హై స్కూల్‌లలో వసతి కల్పించగా, పురుష క్రీడాకారులకు తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల, మాస్టర్ జీ ఉన్నత పాఠశాల, బిషప్ బి వేట హై స్కూల్, రామప్ప పోలీస్ అకాడమీ, రైల్వే ట్రైనింగ్ సెంటర్, జెఎన్ఎస్ హనుమకొండ, రామప్ప ఇంజనీరింగ్ కళాశాలల్లో వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాల సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఫెడరేషన్ సభ్యులకు హరిత, ల్యాండ్‌మార్క్, ఆఫీసర్స్ క్లబ్, రైల్వే గెస్ట్ హౌస్‌లలో వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4 గంటలకు పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయస్థాయి పోటీల నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షులు కైలాస్ యాదవ్, పోటీల నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్, జిల్లా ఖో ఖో సంఘ ఉపాధ్యక్షులు కుసుమ సదానందం, సంయుక్త కార్యదర్శి ఎం. రమణ, రాజారపు రమేష్, శ్రీనివాస్, తెలంగాణ ఖో ఖో సంఘ రిఫ్రిజ్ బోర్డ్ కన్వీనర్ వి. సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో ఫ్రెషర్స్ ఫ్లేయర్ ఫెస్ట్





**వరంగల్, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక కాకతీయ విశ్వవిద్యాలయంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్రెషర్స్ ఫ్లేయర్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విభాగాధిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. రాధిక రాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి (కంట్రోల్లర్ అఫ్ ఎక్సమినేషన్స్) ప్రొఫెసర్_. రాజేందర్ హాజరై ప్రసంగించారు. విభాగం విద్యాభివృద్ధికి అధ్యాపకులు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఆధునిక విద్యా విధానంలో గ్రంథలయాల ప్రాముఖ్యతను, లైబ్రేరియన్ల కీలక పాత్రను ఆయన వివరంగా విశదీకరించారు. అలాగే పూర్వ విద్యార్థిగా, విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ (రాజనీతి శాస్త్రం), కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హనుమకొండకు చెందిన డాక్టర్ కోలహలం రామ్ కిషోర్ ముఖ్య ప్రసంగం చేశారు. ఎంఎల్ఐఎస్సి కోర్స్ ప్రాముఖ్యతను, పీహెచ్‌డీ పరిశోధనలో ఉన్న అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా 2025ఉ26 అకాడమిక్ సంవత్సరంలో గోల్డ్ మెడల్ సాధించిన కుమారి ఎం. నిఖితకు శ్రీ వెంపటి లక్ష్మనారాయణ చారిటబుల్ ట్రస్ట్, ఖమ్మం తరపున రూ.10,000/- నగదు బహుమతి అందజేశారు. ఈ బహుమతిని ట్రస్ట్ కన్వీనర్ డాక్టర్ కోలహలం రామ్ కిషోర్ మరియు విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ బి. రాధిక రాణి విద్యార్థుల సమక్షంలో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఐఎస్సి స్కాలర్లు వడ్డే రవిచంద్ర, పి. కిషోర్, ఎం. రాంరెడ్డి, డి. సురేందర్ తదితరులు, అలాగే ఎంఎల్ఐఎస్సి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. కార్యాలయ సిబ్బంది డి. రవికుమార్, పి. ఎల్లస్వామి, ఏ. రాధా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫ్రెషర్స్ ఫ్లేయర్ ఫెస్ట్ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించడంలో దోహదపడిందని అధ్యాపకులు తెలిపారు.

# పాడి రైతులకు శుభవార్త

**గర్భకోశ వ్యాధుల నివారణపై అవగాహన శిబిరం**

**పశు సంతతి అభివృద్ధికి ముందస్తు చికిత్స తప్పనిసరి: మడిపల్లి సర్పంచ్ బుర్ర రంజిత్**



**హసన్‌పర్తి, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

పశువులకు సోకే గర్భకోశ వ్యాధుల పట్ల పాడి రైతులు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని, సమస్య కనిపించిన వెంటనే పశు వైద్యాధికారులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని మడిపల్లి గ్రామ సర్పంచ్ బుర్ర రంజిత్ కోరారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామంలో ఉమ్మడి వరంగల్ పశుగణాభివృద్ధి సంస్థ, తెలంగాణ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణఉచికిత్స అవగాహన శిబిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ మాట్లాడుతూ, పశుసంతతి అభివృద్ధి మరియు పాడి రైతుల ఆదాయం పెరగాలంటే గర్భకోశ వ్యాధుల నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భకోశ సమస్యల కారణంగా పశువులు ఎదకు రాకపోవడం, పాలు తగ్గడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయని, ఇవి రైతులకు ఆర్థిక నష్టాన్ని కలిగిస్తాయని తెలిపారు. అందుకే పశువుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షస్తూ, అవసరమైనప్పుడు నిపుణుల సేవలు పొందాలని ఆయన అన్నారు. శిబిరంలో పాల్గొన్న పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ జి. సంపత్ రావు మాట్లాడుతూ, శీతాకాలంలో పశువులు ఎదకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఎదకు రాని పశువులకు గర్భకోశ చికిత్స చేయించుకొని, తగిన మందులు వాడుతూ చూలు కట్టించుకోవాలని రైతులకు సూచించారు. అలాగే రైతులు సెక్స్ సార్టెడ్ సెమన్ సదుపాయాన్ని వినియోగించుకొని ఆడ దూడల ఉత్పత్తిని పెంచుకోవచ్చని, దీని ద్వారా పాడి రంగం మరింత బలోపేతం అవుతుందని వివరించారు. ఈ శిబిరంలో ఉపసర్పంచ్ కాందారి ప్రదీప్, చింతగట్టు వియల్ఓ బి. సురేష్, ఎల్లాపూర్ జెవిఓ శారద, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు అనిల్, రాజేష్, రజాక్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పాడి రైతులు హాజరై తమ పశువుల ఆరోగ్య సమస్యలపై వైద్యుల నుంచి సలహాలు పొందారు. ఇటువంటి అవగాహన శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తాయని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బంగ్లా ఘటనలతో క్రికెట్‌కు ముడిపెట్టవద్దు

**హైదరాబాద్,జనవరి5(జై భీమ్ న్యూస్):**

బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రిలీవ్ చేయాలని దాని సహ యజమాని బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ రాజకీయాలను, క్రీడలను కలపొద్దని హితవు పలికారు. ఇప్పుడు ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రెహ్మాన్‌కు మద్దతుగా నిలిచారు. అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడి తర్వాత మనం పాకిస్థాన్‌తో ఏషియా కప్ క్రికెట్ ఆడాము. మీరు బంగ్లాదేశ్ పేసర్‌ను వెనక్కు పంపించేశారు. ఓ బంగ్లాదేశీ మహిళ ఇండియాలో నివసిస్తోంది. ఆమెను కూడా వెనక్కు పంపండి. ఎందుకు ఆమెను ఇండియాలోనే నిలిపి వేశారు? బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఇండియాకు ముఖ్యం. చైనా, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌లో యాక్టీవ్‌గా ఉన్నాయి. మనం దాని గురించి కూడా బాగా ఆలోచించాలి' అని అన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో 2024 జులై, ఆగస్టు నెలల్లో జరిగిన మారణహోమానికి కారణం అప్పటి ప్రధాని షేక్ హసీనానేనంటూ ఆమెను ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్-1 దోషిగా తేల్చింది. హసీనాకు మరణ శిక్ష విధించింది.

# తెలంగాణలో పనులు మానేసి జాతీయ రాజకీయాలా?

**కేసీఆర్, కేటీఆర్‌పై కవిత ఘాటు వ్యాఖ్యలు**



**హైద్రాబాద్, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో ప్రజలకు చేయాల్సిన పనులు పూర్తి చేయకుండా, జాతీయ రాజకీయాల పేరిట దృష్టి మళ్లించడాన్ని తాను అప్పుడే వ్యతిరేకించానని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణలోనే బలమైన పాలన అందించాల్సిన సమయంలో, 'ఏం పీకి కట్టలు కట్టినమని జాతీయ రాజకీయాలకు పోయినారు?' అని ప్రశ్నించారు. కేసీఆర్ఉకేటీఆర్లు బీఆర్ఎస్గా పార్టీ పేరు మార్చి జాతీయ రాజకీయాలకు వెళ్లాలని నిర్ణయించడాన్ని తాను అప్పుడే వ్యతిరేకించానని కవిత గుర్తుచేశారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమగ్రంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, జాతీయ రాజకీయాలపై ఎక్కువ దృష్టి పెట్టడం సరైంది కాదని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలే తమ రాజకీయ దిశను నిర్ణయించాలన్నది తన అభిప్రాయమని, ముందుగా తెలంగాణలో చేయాల్సిన పనులను సక్రమంగా పూర్తి చేసిన తర్వాతే ఇతర రాజకీయ ప్రయోగాలు చేయాలన్నది తన స్పష్టమైన వైఖరిగా కవిత తెలిపారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**వెండి కిలో మరో ఆరువేలు పెరుగుదల**

**హైదరాబాద్,జనవరి5(జై భీమ్ న్యూస్):**

గత నాలుగు, ఐదు రోజులుగా కాస్త స్థిరంగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరలు సోమవారం మళ్లీ దూకుడు పెంచాయి. ఒక్కసారిగా భారీ పెరుగుదల నమోదు చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం, వెండి ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పదకొండు గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 37, 400కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 1,580 రూపాయలు పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 25, 950కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే రూ. 1,450 పెరిగింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1, 37, 550కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1, 26, 100కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. గతం రోజుతో పోల్చుకుంటే కిలోకు ఏకంగా రూ.6 వేలు పెరిగింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 2.65 లక్షలకు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 2.47 లక్షలకు చేరింది. బంగారం, వెండిలో లాభాల స్వీకరణ జరిగి ధరలు తగ్గొచ్చు అనే అంచనాలు వినిపించిన నేపథ్యంలో ఇలా పెరగడం చాలా మంది నిపుణులకు షాకిస్తోంది.

# కాజిపేట్ సోమిడి 62వ డివిజన్‌లో యాదవ సహకార పరపతి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కాజిపేట్, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాజిపేట్ సోమిడి 62వ డివిజన్ పరిధిలోని సోమిడి యాదవ్ నగర్‌లో గల రాధాకృష్ణ ఆలయంలో, యాదవ సహకార పరపతి సంఘం (స్థాపితం: 03-07-2003, రిజిస్ట్రేషన్ నెం: 810/04) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జక్కుల రవీందర్ యాదవ్ (62వ డివిజన్ కార్పొరేటర్) మరియు సిద్ధిరాజు యాదవ్ (ఉమ్మడి వరంగల్ జిల్లా అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు) హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, యాదవ సహకార పరపతి సంఘం స్థాపన నుంచి ఇప్పటివరకు సభ్యుల ఆర్థిక సహకారం, పరస్పర ఐక్యత, సమాజాభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తోందని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. సంఘం చైర్మన్ మెరుగు రాజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కుల వీరస్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శి మంతుర్తి కుమార్ యాదవ్, కోశాధికారులు మేకల కుమార్ యాదవ్, జక్కు రమేష్ యాదవ్తో పాటు గౌరవ అధ్యక్షులు మంతుర్తి తిరుపతి యాదవ్, రాజారాపు బుచ్చయ్య యాదవ్, బోయిని కుమార్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు, ఆర్గనైజర్లు, సలహాదారులు, హెడ్ హాక్ కమిటీ సభ్యులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నూతన సంవత్సరానికి శుభారంభంగా నిలిచి, యాదవ సమాజంలో ఐక్యత, సహకారం మరింత పెరగడానికి దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

# కొత్త సర్పంచ్‌ల్తో నేడు కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం

**దమ్ముంటే జడ్పీ ఎన్నికలు పెట్టాలని దయాకర్రావు డిమాండ్**

**జనగామ,జనవరి5(జై భీమ్ న్యూస్):**

దమ్ముంటే జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సవాలు విసిరారు. అప్పుడే కేసీఆర్ పాలన బాగుందో, రేవంత్ పాలన బాగుందో తేలిపోతుందని స్పష్టం చేశారు. జనగామలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పెంబర్తి నుంచి జనగామ చౌరస్తా మీదుగా సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ కన్వెన్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లతో కేటీఆర్ ఆత్మీయ సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏర్పాట్లను సోమవారం నాడు ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 50 శాతానికిపైగా సర్పంచ్‌లను గెలుచుకున్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల డైవర్షన్ కోసమే కేసీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు.

# ప్రభుత్వ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలి




**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారులు నెలలో కనీసం రెండు సార్లు తప్పనిసరిగా తనిఖీ చేయాలని, ఉపాధ్యాయుల జోక్యం లేకుండా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమం అనంతరం మండల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ వసతి గృహంలో ఫిర్యాదుల పెట్టె (కంప్లైంట్ బాక్స్) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఆ పెట్టెకు సంబంధించిన తాళం ప్రత్యేక అధికారి వద్ద మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు క్రమం తప్పకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యా ప్రమాణాలు, ఆరోగ్యం, శానిటేషన్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అన్న విషయాన్ని తరచుగా పరిశీలించాలని తెలిపారు. వసతి గృహాల తనిఖీ సమయంలో మండల ప్రత్యేక అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, వారి సమస్యలను ప్రత్యక్షంగా విని అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**






**వరంగల్, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీఆర్ఓ విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఎంహెచ్‌వో సాంబశివరావు, డిడబ్ల్యూ ఓ రాజమణి, వరంగల్ ఆర్డీఓ ఏవో ఫణికుమార్ తదితరులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో కలెక్టర్‌కు అందజేశారు. ఈరోజు మొత్తం 151 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 59, జీడబ్ల్యూఎంసీకి 20, డీఆర్డీఓ, డీపీఓలకు 11 చొప్పున, అలాగే వివిధ శాఖలకు సంబంధించిన 50 దరఖాస్తులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, పరిష్కార నిమిత్తం సంబంధిత శాఖ అధికారులతో దరఖాస్తుదారులను సమక్షంలో మాట్లాడించి సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విన్న జిల్లా కలెక్టర్, తక్షణమే పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించలేని దరఖాస్తుల విషయంలో కారణాలను దరఖాస్తుదారులకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, ఉపాధి, సంక్షేమ పథకాలు వంటి అంశాలపై వచ్చిన వినతులను సవివరంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారులు, జర్నలిస్టులకు న్యాయం చేయాలి

**అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**హైద్రాబాద్, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఉద్యమకారులు, జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చి పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని తీవ్రంగా మోసం చేసిందని, కనీసం ఇప్పటికైనా న్యాయం చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, ఉద్యమకారులకు, జర్నలిస్టులకు వెంటనే ప్లాట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్ ప్రసాద్ రావు ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఫరూక్‌నగర్ మండలంలోని కంసాన్‌పల్లి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో 50 ఎకరాల్లో ప్రారంభించిన ఘనీకృత పశు ఉత్పత్తి కేంద్రాన్ని అర్ధాంతరంగా వదిలేశారని ఆరోపించారు. ఆ కేంద్రాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, అలా చేస్తే రైతులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన మండలాలు, పంచాయతీలకు ఇప్పటివరకు సొంత భవనాలు మంజూరు కాలేదని, దాంతో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మండలాలు, పంచాయతీలకు నూతన భవనాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా అనేకమందికి రేషన్ కార్డులు మంజూరు కావాల్సి ఉందని, అదే విధంగా రేషన్ డీలర్ల కొరత కూడా తీవ్రంగా ఉందని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ రెండు సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రస్తావించిన అంశాల్లో ఉద్యమకారులు, జర్నలిస్టులకు ప్లాట్ల అంశం అత్యంత కీలకమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఉద్యమకారులు ప్లాట్ల కోసం ఎదురుచూస్తుండగా, జర్నలిస్టులు దాదాపు మూడు దశాబ్దాలుగా నిరీక్షణలోనే ఉన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఏ ప్రభుత్వమూ ఈ అంశంపై స్పష్టమైన చర్యలు తీసుకోలేదని విమర్శలు ఉన్నాయి. ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ప్లాట్లు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తడం శుభపరిణామంగా భావిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు ప్లాట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని, లేకపోతే గత ప్రభుత్వాల సరసన నిలిచిపోతుందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# పాడి రైతులకు శుభవార్త గర్భకోశ వ్యాధుల నివారణపై అవగాహన శిబిరం

**పశు సంతతి అభివృద్ధికి ముందస్తు చికిత్స తప్పనిసరి**
**మడిపల్లి సర్పంచ్ బుర్ర రంజిత్**



**హసన్‌పర్తి, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

పశువులకు సోకే గర్భకోశ వ్యాధుల పట్ల పాడి రైతులు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని, సమస్య కనిపించిన వెంటనే పశు వైద్యాధికారులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని మడిపల్లి గ్రామ సర్పంచ్ బుర్ర రంజిత్ కోరారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామంలో ఉమ్మడి వరంగల్ పశుగణాభివృద్ధి సంస్థ, తెలంగాణ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణఉచికిత్స అవగాహన శిబిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ మాట్లాడుతూ, పశుసంతతి అభివృద్ధి మరియు పాడి రైతుల ఆదాయం పెరగాలంటే గర్భకోశ వ్యాధుల నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భకోశ సమస్యల కారణంగా పశువులు ఎదకు రాకపోవడం, పాలు తగ్గడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయని, ఇవి రైతులకు ఆర్థిక నష్టాన్ని కలిగిస్తాయని తెలిపారు. అందుకే పశువుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైనప్పుడు నిపుణుల సేవలు పొందాలని ఆయన అన్నారు. శిబిరంలో పాల్గొన్న పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ జి. సంపత్ రావు మాట్లాడుతూ, శీతాకాలంలో పశువులు ఎదకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఎదకు రాని పశువులకు గర్భకోశ చికిత్స చేయించుకొని, తగిన మందులు వాడుతూ చూలు కట్టించుకోవాలని రైతులకు సూచించారు. అలాగే రైతులు సెక్స్ సార్టెడ్ సెమన్ సదుపాయాన్ని వినియోగించుకొని ఆడ దూడల ఉత్పత్తిని పెంచుకోవచ్చని, దీని ద్వారా పాడి రంగం మరింత బలోపేతం అవుతుందని వివరించారు. ఈ శిబిరంలో ఉపసర్పంచ్ కాందారి ప్రదీప్, చింతగట్టు వియల్ఓ బి. సురేష్, ఎల్లాపూర్ జెవిఓ శారద, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు అనిల్, రాజేష్, రజాక్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పాడి రైతులు హాజరై తమ పశువుల ఆరోగ్య సమస్యలపై వైద్యుల నుంచి సలహాలు పొందారు. ఇటువంటి అవగాహన శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తాయని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నల్గొండ బీసీ బాలికల హాస్టల్లో విషాద ఘటన

**యాసిడ్ తాగి డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యయత్నం**

**హైద్రాబాద్, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

నల్గొండ పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్లో నివాసం ఉంటున్న డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థిని హిమశ్రీ యాసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించిన ఘటన కలకలం రేపింది. హిమశ్రీ నల్గొండ కలశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని మొదట స్థానిక ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే నిమ్స్ ఆసుపత్రికు తరలించారు. ప్రస్తుతం ఆమెకు అత్యవసర చికిత్స కొనసాగుతోందని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి, యాసిడ్ హాస్టల్‌కు ఎలా చేరింది, ఆత్మహత్యాయత్నానికి కారణాలు ఏమిటన్న కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. హాస్టల్ నిర్వాహకులు, సహ విద్యార్థుల వాంగ్మూలాలు నమోదు చేస్తున్నారు. ఈ ఘటనతో నల్గొండలో ఆందోళన నెలకొంది. విద్యార్థినుల భద్రత, హాస్టళ్లలో పర్యవేక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# డోనాల్డ్ ట్రంప్ యుద్ధోన్మాదాన్ని ఖండిద్దాం

**వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను విడుదల చేయాలి**
**వామపక్ష విద్యార్థి సంఘాల నిరసన**




**వరంగల్, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు వద్ద వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అమెరికా సాయుధ బలగాలు వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదూరో మరియు ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి తీస్కుళ్లినట్లు వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ తీవ్ర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షురాలు అనుష తదితరులు పాల్గొని మాట్లాడారు. డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ శాంతి కోసం నోబెల్ శాంతి బహుమతి కోరుతూ యుద్ధాలు ఆపుతానని చెప్పడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని, మరోవైపు వెనిజులా దేశ అధ్యక్షుడు మరియు ఆయన భార్యను అమెరికా మిలిటరీ ద్వారా ఎత్తుళ్లడం ఆ దేశంపై యుద్ధం ప్రకటించినట్లేనని వారు ఆరోపించారు. ఇది ప్రపంచ శాంతికి తీవ్ర విఘాతం కలిగించే చర్యగా వారు పేర్కొన్నారు. అమెరికా ప్రపంచ దేశాల మధ్య చిచ్చు పెడుతూ తన ఆయుధ వ్యాపారాన్ని కొనసాగిస్తోందని, వెనిజులా దేశంలోని చమురు వనరులు, సహజ సంపదలపైనే ఈ దాడి జరిగిందని వారు విమర్శించారు. ఇలాంటి పరిణామాలపై యునైటెడ్ నేషన్స్ (యూఎన్ఓ) స్పందించకపోవడం విచారకరమని పేర్కొంటూ, డోనాల్డ్ ట్రంప్‌ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజె)లో విచారించి యుద్ధ నేరస్తుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వియత్నాం, ఆఫ్ఘనిస్తాన్ వంటి దేశాల్లో అమెరికా సైన్యం ప్రజల చేతిలో ఓడిపోయిన చరిత్రను గుర్తు చేస్తూ, అమెరికా తన దూకుడు విధానాన్ని మార్చుకోకపోతే వెనిజులా ప్రజలు కూడా తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తక్షణమే అమెరికా తన అదుపులో ఉన్న వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదూరో, ఆయన భార్యను విడుదల చేసి ప్రపంచ దేశాలకు క్షమాపణ చెప్పాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ, కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు జస్వంత్, నవీన్, లావణ్య, రఘు, శశి తదితర నాయకులు పాల్గొన్నారు.

# సిద్దిపేట మెడికల్ కాలేజ్ విద్యార్థిని ఆత్మహత్య కేసులో కీలక మలుపు

**ప్రేమ వ్యవహారమే కారణమని నిర్ధారణ**
**డాక్టర్ ప్రణయ్ తేజ్ అరెస్ట్**




**హైద్రాబాద్, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

సిద్దిపేట మెడికల్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని లావణ్య ఆత్మహత్య కేసులో కీలక మలుపు తిరిగింది. ఈ ఘటనకు ప్రేమ వ్యవహారమే ప్రధాన కారణంగా పోలీసులు నిర్ధారించారు. లావణ్య ఆత్మహత్యకు దారితీసిన ఘటనల్లో పాత్ర ఉన్నట్లు తేల్చిన పోలీసులు డాక్టర్ ప్రణయ్ తేజ్ను అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో, లావణ్య మరియు ప్రణయ్ తేజ్ గత ఏడాది నుంచి ప్రేమ సంబంధం కొనసాగిస్తున్నట్లు వెల్లడైంది. అయితే వివాహ విషయానికి వచ్చేసరికి కులం వేరని కారణంతో ప్రణయ్ వెనక్కి తగ్గినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పరిణామం లావణ్యను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేసిందని పోలీసులు పేర్కొన్నారు. ప్రణయ్ వైఖరితో తీవ్ర మనస్తాపానికి లోనైన లావణ్య పాయిజన్ ఇంజెక్షన్ వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సాంకేతిక ఆధారాలతో సహా విచారణలో తేలింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కాల్ రికార్డులు, చాట్ వివరాలు వంటి ఆధారాలను సేకరించి, వాటి ఆధారంగా ప్రణయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన వైద్య విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యం అంశాలపై మరోసారి చర్చకు దారి తీసింది. కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో మరింత లోతైన విచారణ కొనసాగుతోందని సిద్దిపేట పోలీసులు తెలిపారు.

# పి.డి.ఎస్.యు. కేయూ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్ష, కార్యదర్శులుగా బాలకృష్ణ, కావ్యలు

**హన్మకొండ, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**




కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) 12వ మహాసభలో యూనివర్సిటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ మహాసభలో 21 మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకోగా, అధ్యక్షులుగా బి. బాలకృష్ణను, ప్రధాన కార్యదర్శిగా వి. కావ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా పి. అనూష, లోకేష్, అనిల్‌లను, సహాయ కార్యదర్శులుగా గణేష్, సంగీత, నాగరాజులను, కోశాధికారిగా వంశీని ఎంపిక చేశారు. అలాగే యాదగిరి, శ్రీజ, చందు, వంశీ, సాధన, దామోదర్, శ్రీకాంత్, ప్రసన్న, అరుణ్, వినోద్, బావు సింగ్, మనోజ్ కుమార్‌లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం నిర్వహించిన మహాసభలో యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు, విద్యా వ్యవస్థలో నెలకొన్న లోపాలపై విస్తృత చర్చ జరిపి పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. కాకతీయ యూనివర్సిటీ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని, మెస్ డిపాజిట్ విధానాన్ని రద్దు చేసి విద్యార్థులందరికీ ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులన్నింటినీ రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని తీర్మానించారు. అదేవిధంగా యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ తదితర టెక్నికల్ కోర్సుల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని, అడ్మిషన్ పొందిన పరిశోధక విద్యార్థులందరికీ నెలకు రూ.35,000 ఫెలోషిప్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతర్జాతీయ అంశాలపై స్పందిస్తూ, వెనుజుల దేశంపై అమెరిక సామ్రాజ్యవాద దాడిని ఆపాలని కూడా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల హక్కుల సాధన కోసం పి.డి.ఎస్.యు పోరాటాలు కొనసాగిస్తుందని, యూనివర్సిటీ అభివృద్ధి, విద్యార్థుల సంక్షమమే లక్ష్యంగా సంఘం ముందుండి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

# జనగామలో బీఆర్ఎస్ నేతల సందడి

### సర్పంచ్‌ల సన్మాన సభ ఏర్పాట్ల పరిశీలన, మున్సిపాలిటీ ఎన్నికలపై దృష్టి

**జనగామ, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



జనగామ జిల్లాకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో, జనగామ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సభా స్థలిని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ శాసనసభ్యులు రాజయ్యతో పాటు జిల్లా, మండల స్థాయి బీఆర్ఎస్ నాయకులు కలిసి పరిశీలించారు. సభా స్థలి ఏర్పాట్లు, వేదిక నిర్మాణం, భద్రత, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో, పార్టీ శ్రేణులతో చర్చించి తగిన సూచనలు చేశారు. సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. వార్డు స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఇంచార్జ్‌లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని పెంచాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు చురుకుగా వ్యవహరించాలని, ప్రతి కార్యకర్త ఓటర్లతో నిరంతరం సంబంధం కొనసాగించాలని నేతలు సూచించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా పట్టణాభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ విజయం కోసం సమిష్టిగా పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

# మేడారం జాతర నేపథ్యంలో రహదారి ఆక్రమణ దుకాణాల తొలగింపు




### ఎస్పీ, కలెక్టర్ సమన్వయ చర్యలు

**ములుగు జిల్లా, 5 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లాలో జరగనున్న మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ మహా జాతర సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలుగా రహదారి ఆక్రమణపై జిల్లా యంత్రాంగం కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో రహదారిపై ఆక్రమణ చేసి ఏర్పాటు చేసిన దుకాణాలను రహదారి నుంచి 12 అడుగుల దూరంలో ఉన్న వారి నిర్దేశిత (అసలు) స్థానాలకు వెనక్కి మార్చే కార్యక్రమాన్ని సోమవారం రాత్రి జిల్లా అధికారులు చేపట్టారు. ఈ చర్యలను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా పోలీసు అధికారి కేకన్ సుధీర్ రామనాథ్ స్వయంగా పర్యవేక్షంచారు. అధికారులు వ్యాపారులతో సౌమ్యంగా, మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ, మేడారం జాతర సమయంలో ఏర్పడే విపరీతమైన జనసందోహం, వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపడుతున్నామని వివరించారు. భక్తుల సురక్షత రాకపోకలు, వాహనాల సాఫీగా ప్రయాణం, అత్యవసర సేవలకు అడ్డంకులు లేకుండా ఉండటం లక్ష్యంగా ఈ రహదారి విస్తరణ చర్యలు చేపట్టామని అధికారులు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే సందర్భంలో చిన్న అడ్డంకి కూడా ప్రమాదాలకు దారితీయవచ్చని పేర్కొంటూ, ముందస్తు జాగ్రత్తలతోనే సమస్యలను నివారించగలమని స్పష్టం చేశారు. అధికారుల సూచనలను వ్యాపారులు అర్థం చేసుకొని సంపూర్ణంగా సహకరించడంతో రహదారి విస్తరణ ప్రక్రియ సక్రమంగా పూర్తయ్యింది. ఫలితంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రహదారి మార్గం సుగమంగా మారింది. ఇదే సందర్భంలో ఎస్పీ స్థానిక పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇకపై రహదారి ఆక్రమణ జరగకుండా నిరంతరం తనిఖీలు చేపట్టాలని, ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ, ఓఎస్డీ, ఆర్డీఓతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షంచారు. మేడారం జాతరను శాంతియుతంగా, భక్తులకు ఇబ్బందుల్లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో ముందుకెళ్తోందని అధికారులు తెలిపారు.

# వరంగల్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం

### ముగ్గురికి జైలు, 86 మందికి భారీ జరిమానాలు

**వరంగల్, జనవరి 5, 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌కు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈనెల 5న నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 89 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిని గౌరవ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా, మొహ్మద్ ఖాజా పాషా (శివ నగర్, వరంగల్), బొంత సురేష్ (నార్లాపూర్, తాడ్వాయి, ములుగు జిల్లా), సిలివేరు దాశ్రు (దేశాయిపేట్, వరంగల్)లకు కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగిలిన 86 మంది నిందితులకు కలిపి రూ.72,100/- జరిమానా విధించగా, కోర్టు ఆదేశాల మేరకు జరిమానాలు వసూలు చేశారు. అదేవిధంగా, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన మరో ముగ్గురిని కోర్టులో హాజరు పరచగా, వారికి రూ.1,500/- జరిమానా విధించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్. సుజాత మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# విద్యార్థుల ప్రతిభను గుర్తించాలి

### ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు ఎంతో అమోఘం
### వికసిత్ భారత్ ఛాంపియన్షిప్ కు ఎంపికైన పి.అఖిల
### అభినందించిన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎం రమణ

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**



ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంతో ప్రోత్సహించాలని కేయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ రమణ తెలిపారు. కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పి. అఖిల, ఎ. వినయ్, ఎస్కే. సానియా ఎం. పూజ జ్యోతిక హైదరాబాద్‌లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో మైభారత్ - ఎన్‌వైఎఫ్- విబివైఎల్‌డి-2026 ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జాతీయ యువజనోత్సవ పోటీలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో, పి. అఖిల జాతీయ స్థాయి పోటీ అయిన స్టేజ్ పోర్ట్ ఉ వికసిత్ భారత్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈ పోటీ 07-01-2026 నుండి 13-01-2026 వరకు న్యూఢిల్లీలో జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు, అఖిల ఆయన ముందు తన ప్రజెంటేషన్‌ను ఇవ్వనుంది. స్మార్ట్ వ్యవసాయం, భవిష్యత్ రైతు: అనే అంశంపై ఆమె ఇచ్చిన ప్రజెంటేషన్, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి, సుస్థిర వృద్ధిని ప్రోత్సహించడానికి ఉద్దేశించిన స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, వినూత్న విధానాలపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ డి. శైలజ, ఎం. సౌజన్య మరియు ఎ. సిద్ధార్థ, బోధన మరియు బోధనేతర సిబ్బందితో కలిసి అఖిల సాధించిన ఈ అద్భుతమైన విజయాన్ని అభినందించి, జాతీయ స్థాయిలో కూడా ఆమె నిరంతర విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# అయ్యప్ప స్వామి సన్నిధిలో తెలంగాణ కోరికలు

### కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి, దాస్యం వినయ్ భాస్కర్ మంత్రి కావాలి




**శబరిమల, 5 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఉద్యమకారుడు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చాగంటి రమేష్ అయ్యప్ప స్వామి మాల విరమణ సందర్భంగా శబరిమలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాల ధరించి 101 రోజుల వ్రతాన్ని పూర్తి చేసిన సందర్భంగా ఇరుముడితో శబరిమల యాత్రకు బయలుదేరిన ఆయన, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం స్వామి సన్నిధిలో మొక్కులు చెల్లించారు. శబరిమల యాత్రలో భాగంగా పంబా నుంచి అయ్యప్ప స్వామి సన్నిధానం వరకు పాదయాత్ర చేస్తూ, నెత్తిన ఇరుముడి, చేతిలో ఫ్లెక్సీతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, అలాగే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మళ్లీ భారీ మెజారిటీతో దాస్యం వినయ్ భాస్కర్ గెలిచి తెలంగాణ రాష్ట్రానికి మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. పంబా నుంచి అయ్యప్ప సన్నిధానం వరకు సాగిన ఈ పాదయాత్రలో చాగంటి రమేష్ భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షమం కోసం స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్రోజ్ సంపత్‌తో పాటు పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొని భక్తిశ్రద్ధలతో యాత్రను పూర్తి చేశారు. అయ్యప్ప స్వామి కృపతో తెలంగాణకు మళ్లీ సుభిక్షం, రాజకీయ స్థిరత్వం కలగాలని ఆకాంక్షస్తూ ఈ పాదయాత్ర ముగిసింది.

# వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన సదస్సు

**వరంగల్, 5 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



వరంగల్ నగరంలోని వరంగల్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, నగరంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఆటో డ్రైవర్లకు పలు కీలక సూచనలు అందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా మద్యం సేవించి ఆటో నడపరాదని, ప్రతి ఆటోకు చట్టబద్ధమైన నెంబర్ ప్లేటు తప్పనిసరిగా ఉండాలని, ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్ల వినియోగం నిషిద్ధమని తెలిపారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఆటో నడిపే సమయంలో విధిగా యూనిఫామ్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించాలని, వేగంగా ఆటో నడపకూడదని సూచించారు. డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారిని సురక్షతంగా వారి గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లదేనని తెలిపారు. అదేవిధంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయరాదని, ఆటోలో అనుమతికి మించిన ప్రయాణికులను ఎక్కించుకోవద్దని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో సుమారు 50 మంది ఆటో డ్రైవర్లు పాల్గొని ట్రాఫిక్ నియమాలపై స్పష్టత పొందారు. నగరంలో సురక్షత రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ పోలీస్ శాఖ ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాలు డ్రైవర్లలో బాధ్యతాభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా




# టాలీవుడ్ లో ఈ హీరోపైనే నా క్రష్: మాళవిక మోహనన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన ః ది రాజా సాబ్ః సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హారర్ కామెడీ చిత్రం జనవరి 9న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు నటిస్తుండగా, వారిలో ఒకరైన మాళవిక మోహనన్ తన తాజా ఇంటర్వ్యూలో ఆసక్తిర విషయాలను పంచుకున్నారు. ప్రమోషనల్ ఇంటర్వ్యూలలో భాగంగా మాళవిక మోహనన్ ప్రభాస్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఃబాహుబలిః సినిమా చూసిన తర్వాత నుంచీ ప్రభాస్ తనకు క్రష్ అని, ఆయనతో కలిసి నటించడం తన కల నెరవేరినట్లు ఉందని వెల్లడించారు. గతంలో ఃసలార్ః సినిమాలో నటించే అవకాశం మిస్ అయినా, ఇప్పుడు ఃది రాజా సాబ్ఃతో ఆ కల నెరవేరిందని, ఇదంతా విధి అని ఆమె అన్నారు. షూటింగ్ సమయంలో ప్రభాస్ ప్రవర్తన చాలా బాగుందని, ఆయన చాలా మధురమైన వ్యక్తి అని మాళవిక పొగడ్తలు కురిపించారు. అంతేకాదు, హైదరాబాద్ బిర్యానీని కూడా తనకు తినిపించారని సరదాగా చెప్పుకొచ్చారు. మాళవిక చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ప్రభాస్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో మాళవికతో పాటు నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కూడా హీరోయిన్లుగా పాత్రల్లో కనిపించనున్నారు. సంజయ్ దత్, బోమన్ ఇరానీ వంటి బాలీవుడ్ నటులు కూడా నటిస్తోన్న ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్లో విడుదల కాబోతోంది.

# ఈ సినిమా చూస్తే టైమ్ మెషీన్ లో ఎక్కినట్టే ఉంటుంది: అనిల్ రావిపూడి



మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఃమన శంకరవరప్రసాద్ గారుః చిత్ర ట్రైలర్‌ను ఆదివారం నాడు తిరుపతిలో విడుదల చేశారు. ఇది కేవలం రెండున్నర నిమిషాల ప్రదర్శన మాత్రమేనని, థియేటర్లలో రెండున్నర గంటలకు పైగా సాగే మెగా రైడ్‌కు సిద్ధంగా ఉండాలని దర్శకుడు అనిల్ రావిపూడి ఈ సందర్భంగా అభిమానులకు పిలుపునిచ్చారు. చిరంజీవి సరసన నయనతార కథనాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంక్రాంతి పండగ కానుకగా జనవరి 12న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ, ‹తిరుపతి అంటే నాకు చాలా ప్రత్యేకమైన సెంటిమెంట్. నా ప్రతి సినిమా ప్రారంభమైనా, విడుదలైనా శ్రీవారిని దర్శించుకుంటాను. ఆయన దయవల్లే నా ౖరీర్ విజయవంతంగా సాగుతోంది. అలాంటి పవిత్ర క్షత్రంలో మెగాస్టార్ చిరంజీవి గారి సినిమా ట్రైలర్‌ను విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. నేను చిరంజీవి గారికి వీరాభిమానిని. ఒక సగటు అభిమానిగా ఆయనలో ఏమేమి చూడాలనుకున్నానో, ఆ అంశాలన్నింటినీ ఈ కథలో పొందుపరిచాను. మీరు చూసింది కేవలం ట్రైలర్ మాత్రమే. థియేటర్‌లో టైమ్ మెషీన్‌లో ప్రయాణించినట్లుగా వింటేజ్ చిరంజీవిని చూసి బయటకు వస్తారు. ఆయన ఎనర్జీ, కామెడీ టైమింగ్, స్వాగ్ అద్భుతంగా ఉంటాయి అని వివరించారు. శంకరవరప్రసాద్ పాత్రను తాను రాసుకున్న దానికంటే చిరంజీవి తన నటనతో రెట్టింపు వినోదాన్ని అందించారని కొనియాడారు. ‹ఆయన ఎంటర్‌టైన్‌మెంట్ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. ఃమీసాల పిల్లః పాట ఇప్పటికే యూట్యూబ్‌ను షేక్ చేస్తోంది. దీనికి సంగీత దర్శకుడు భీమ్స్‌కు ధన్యవాదాలు. గత సంక్రాంతికి వచ్చినట్లే, ఈసారి కూడా వస్తున్నాం. ఇది నా ౖరీర్‌లో నాలుగో సంక్రాంతి చిత్రం. నన్ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని అన్నారు. ఈ సందర్భంగా నటీనటులు, సాంకేతిక బృందానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ‹మన జనరేషన్‌లో చిరంజీవి, వెంకటేశ్ గారిని ఒకే ఫ్రేమ్‌లో చూడాలన్న కల ఈ చిత్రంతో నెరవేరింది. ఈ పాత్రకు ఒప్పుకున్న వెంకటేశ్ గారికి స్పెషల్ థ్యాంక్స్. అలాగే, షూటింగ్ సమయంలో సమ్మె కారణంగా కొంత ఆటంకం ఎదురైనా, నయనతార గారు పూర్తి సహకారం అందించడంతోనే సినిమా సమయానికి పూర్తయింది. ప్రమోషన్లలో కూడా పాల్గొంటున్న ఆమెకు నా కృతజ్ఞతలు. అందరం జనవరి 12న థియేటర్లలో కలుసుకుని కలిసి నవ్వుకుందాం‹ అని అనిల్ రావిపూడి పిలుపునిచ్చారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. విడుదలైన ట్రైలర్‌లో అనిల్ రావిపూడి మార్క్ కామెడీతో పాటు, చిరంజీవి అభిమానులను ఉర్రూతలూగించే యాక్షన్ సన్నివేశాలు ఉండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.



# నయనతారపై తమిళ తంబీల ఆగ్రహం

టాలీవుడ్‌లో ఇప్పుడు స్టార్ హీరోయిన్ నయనతార హాట్ టాపిక్ గా మారారు. దాదాపు దశాబ్దం పాటు ఏ సినిమా ప్రమోషన్లకూ వెళ్లకుండా, ఃనో ప్రమోషన్ః పాలసీని గట్టిగా పాటిస్తూ వచ్చిన ఆమె... మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న ఃమన శంకర వరప్రసాద్ గారుః చిత్రం కోసం మాత్రం ఆ నియమాన్ని పక్కనపెట్టారు. దర్శకుడు అనిల్ రావిపూడితో కలిసి న్యూ ఇయర్ స్పెషల్‌గా విడుదల చేసిన ప్రమోషనల్ వీడియోలో నయన్ సరదాగా కనిపించి, స్వయంగా ‹ప్రమోషన్స్ ఏమీ లేవా?‹ అని అడగడం చూసి తమిళ సినీ వర్గాలు షాక్‌లో పడ్డాయి. అనిల్ రావిపూడి ఆశ్చర్యంతో నవ్వుతూ, నయన్ ప్రమోషన్లకు ఒప్పుకోవడమే పెద్ద ప్రమోషన్ అని జోక్ చేశారు. చివర్లో చిరు స్టైల్‌లో డైలాగ్ చెప్పి, సినిమా జనవరి 12న రిలీజ్ అని అనౌన్స్ చేయడం సూపర్ హిట్ అయింది. ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ కూడా కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లపై నయనతార పాల్గొంటుండటం కోలీవుడ్‌లో మాత్రం పెద్ద చర్చనీయాంశం అయింది. తమిళంలో ఎంత పెద్ద హీరోలతో నటించినా, తన సొంత లేడీ ఓరియెంటెడ్ చిత్రాలకు కూడా ప్రమోషన్లకు రాని నయన్, తెలుగు సినిమా కోసం ఇలా ముందుకు రావడం తమిళ ప్రేక్షకులు, నిర్మాతలు జీర్ణించుకోలేకపోతున్నారు. సోషల్ మీడియాలో ‹తమిళ సినిమాలు మీకు టమాటా పచ్చడి లాగా చులకనగా కనిపిస్తున్నాయా?‹ అంటూ ఘాటు ట్రోల్స్, విమర్శలు వెల్లువెత్తాయి. తమిళ నిర్మాతలను ఇబ్బంది పెడుతున్నారని, టాలీవుడ్ పట్ల పక్షపాతం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.